[కథ]

# ఉల్లా - సీదా

శ్రీజయంతి కుమారస్వామి

"నీకు ఏదన్నాడో పాతకోటు యివ్వు మామయ్యా!" అని అడిగాడు సుబ్బారావు. ఈమాట అడగడానికే అతను యిప్పుడు మేనమామ యింటికి వచ్చాడు. మేనమామ యెదురె రితోనో కులాసా కుచ్చిటప్పాలు, వాళ్ల ఆఫీసులో చమత్కారాలు మాట్లాడుతున్నాడు. ఆదివారం ఐతే-ఆకలి గూడా కాదల్లేవుంది. సుబ్బారావు ఓపిగ్గా ఖర్చుని అంతా వెళ్లిపోయాక ఈమాట అడిగాడు.

"ఏంరో కథ?" అన్నాడు మామయ్య!"

"ఉద్యోగం వచ్చింది మామయ్యా!"

సుబ్బారావునుదురు ధళధళా మెరిసింది.

"ఎక్కడ్రా—"

"బ్రాంచిలో—"

"ఎన్నాళ్లురా? ఆక్టింగా?"

"ఏమో, ప్రొవిజనల్ వున్నన్నాళ్లు!"

"జీతం—"

"పాతికే—"

మామయ్య చిన్న నిట్టూరుపు తీశాడు.

పాపం, ఆ అబ్బాయి నిన్నసాయంత్రం గూడా వచ్చి వెళ్లావండీ! అని యింటోంచి అత్తయ్యవొచ్చి, మాటకలిపి వెళ్లిపోయింది.

"వారే-కుదురుగా యీవుద్యోగం నిలబెట్టుకుంటా?"

—సుబ్బారావు చిన్నబుచ్చుకున్నాడు. మేనమామ అదిచూచాడు.

"వారే సుబ్బా. నీమంచికోసమే చెబుతున్నాను. వొళ్లుదగ్గిర పెట్టుకుని-జాగర్తగా పనిచెయ్యాలి, తెలిసిందా?"

సుబ్బారావు మందహాసం చేశాడు. అర్థమైంది అన్నట్లు.

"నువ్విదే కాదు ట్రా. వుద్యోగం చెయ్యటం—"

"అవును మామయ్యా?"

మేనమామకు ఫక్కున నవ్వువొచ్చింది.

"వారే సుబ్బా — తలబాకాచుట్టుకోవం చాతవునుట్రా?"

సుబ్బారావు లెల్లపోయి చూచాడు. అచ్చంగా అమ్మ నవ్వుతున్నట్లే వుంది. మేనమామంటే - అమ్మ - తరువాత అమ్మ అనుకున్నాడు.

"వారే సుబ్బా. నువ్వు యేమనుకున్నా సరే. నువ్వుబాగుపడ్డమే నాకావలిసింది. నిన్ను ఎత్తుకుపెరిగాను. నీ కక్కలు ఎత్తేశాను. నిన్ను ఆడిస్తూ - నీవు ఏడిస్తే - నేను ఏడిచాను. తెలిసిందా, నీవు ఖులాసాగా వుండటం, నువ్వు ప్రయోజకుడవి అనిపించుకోటం కన్న నాకాక్కలిసింది లేదు. నీ యిష్టం వొచ్చిన కోట్లుతీసుకో—"

"ఆ అబ్బాయికి తెలిదుటండీ, లేవయ్యా, నువ్వుకూడా కాళ్లుకడుక్కో." అంది అత్తయ్య.

"నుతేం లేదురా! చిన్నప్పటినుంచీ అల్లరిపిల్లాడివి. నువ్వు యీకాస్తా నెగ్గుకున్నావో నీ జీవితం హాయినిపడిం దన్న మాట. ఇక్కడ చెప్పిందో—"

సుబ్బారావు తలతిప్పాడు.

"సుబ్బా జీవితం అంటే ప్రతినిమిషమూ కష్టం-సుఖం తెలిసిందా. అందులో మనబోటివాళ్లకు. నువ్వు - నీ లల్లాయిపాటలూ అల్లరి వేషాలూ కట్టిపెట్టాలి. పిల్లల దగ్గిర తేలికైనావో—"

"ఎందుకౌతాను, మామయ్యా!"

"అమ్మో అల్లా అనకు. వాళ్లు సహస్రాక్షులు. వాళ్లకు కాస్త అలుసిచ్చావో నిన్ను ఈకుర్ర ఈకాళ్లోకుక్కతోకా లాగినిడిచి పెడతారు!"

"అల్లాగే—"

"అన్నింటికీ ముఖ్యం- కుదురుగా వుండటం!"

కుదురు! తనకు గ్రాహ్యంకం తెలిసింది మొదలుకొనీ అంధరూ ఇదేపాట. తాను ఏనాడు కుదురుగాలేడు? కుదురుగా వుండటం అంటే 'సగం చచ్చినశవం' అని అర్థమైతే తాను అల్లాలేడు. తాను ఎవరికి 'హారం' చేశాడు? తానుగూడ కట్టుకోలేమూ, బీడీలు తాగడమూ, కిల్లీ కొట్లో అప్పుపెట్టడమూ తప్పయితే ఇవి మహామహా పెద్దలూ చేస్తున్న వేగా. డబ్బులేని వాడల్లా 'హానిచేశేవాడు' అనా? ఏమిటో ఈగోల. తనకెందుకు, తాను రేపటినుంచీ-టీచరు. తను లోకంలోంచి తప్పుకుని-అల్లాగే - సగంచచ్చినట్లే అఘోరించబోతున్నాడు. అప్పుడైనా కుదురుగా వున్నాడమ్మా! అంటుందో, అనకో లోకం.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?"

నేను చచ్చినమన్నాడేనా - నాకు కుదురుందని అంటారా? అని చూస్తున్నా" అన్నాడు.

తను అందామని అనుకోనిమాట. తెలీకుండానే బయలుదేరి-పెదిమల్ని దాటింది.

మేనమామ నొచ్చుకున్నాడు. పిల్లాడు గనకా, తనకు ప్రేమవుంది గనుకా-ఆయనకు కొంచెంకోపమాయవచ్చింది.

"వారే చూడూ సుబ్బా. ఉన్నమాటంటే పులుకు ఎక్కువ! అరే యీకాస్తకు కళ్లంబడినీళ్లు ఎందుకురా? నా. సుబ్బా, సుబ్బా, నవ్వూ, వోసారి. వారే - గూడ కట్టుగట్టి, ఈలపాటలు వేస్తూ నడుస్తూనూ, రాత్రెళ్లు ఫాద్రోయీ, అర్ధరాత్రెళ్లు నిశోయీ యింటికొచ్చి పడుకుంటూంటే-కుదురుగా వున్నాడని ఎవరనుకుంటారా?"

"ఇంటోవుంటే భయమేస్తుంది మామయ్యా! చెబితే నీవు నమ్ముతావో, నమ్మవోగానీ. అమ్మానాన్న నేళ్ల కక్కబట్టుగుపాడివి!" అన్నాడు మేనమామ.

[కథ]

# ఉల్లా - సీదా

శ్రీజయంతి కుమారస్వామి

చాలు- ఏదో ఒకటి అని రాని రంపాన పెడతారు. పోనీ అనీ పోట్లాడుదామా అంటే- వాళ్లెవరూ? వాళ్లెందుకు పోట్లాడుతున్నారూ? అంటే- దరిద్రం కనక. మామయ్యా. మాకే డబ్బు వుంటే- నన్ను అందరూ, వాడికేమమ్మ, మహారాజు అంటా రనుకుంటా."

"డబ్బున్న వాళ్ల నేం నెత్తిన పెట్టుకోమంటారా ప్రపంచం. అందర్నీ అంటుంది ఎక్కడ వుంటే అక్కడ అంటుంది."

"నేనేం రిస్టువాచీ పెట్టుకొని తిరగలేదు. ఎవరి శుభాన్నీ చూచి ఓర్వక ఏడవలేదు. ఎవర్నీ అల్లరి చేయలేదు. కొంగతనం చెయ్యలేదు. ఎవరి కొంపలోనూ చిచ్చు పెట్టలేదు. మాకు దరిద్రం గనక, యిల్లంటే భయం గనక- నాలాగే తిరిగేవాళ్లతో కబుర్లు చెప్పి- పాటలు పాడి, రోజులు వెళ్లబుచ్చాను. నేనేం- ఎవర్తెనూ లేవతీళ్లో, కన్నాలు వేశో, తప్పతాగో వొచ్చి ఏడన్నా చేస్తే-నన్ను—"

"అవి గూడా చెయ్యాలనుంటేంరా సుబ్బా."

"లేదు. అవి చేస్తే ఏమనవచ్చో-అవన్నీ చేయకుండానే పడ్డాను. నాగుండె ఈ మాటలల చిట్టెం కట్టింది" అని సుబ్బారావు యించుమించు ఎక్కి ఎక్కి ఏడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లున్నాడు, మేనమామ కనిపెట్టాడు! స్నానం చేద్దాం రారా అని యిద్దిరూ పంపుదగ్గిరికి బయలుదేరారు.

"నే వెళ్లొస్తాను మామయ్యా" అన్నాడు సుబ్బారావు.

"వెళుదుగాని లేరా. నీట్గా వుండు. టంచన్‌గా పైసుకు పో. ప్రతిరోజూ అయిను నిమిషాలు ముందుగా బడికిపో. అయిను నిమిషాలు ఎక్కువ వుండిరా."

"సరే, చెప్పా మామయ్యా, ఇదుగో ఇని ఉన్నయ్యే ఇవే అనుభవరత్నాలు-చెప్పు."

"ఎన్నడూ చిన్నచిన్న సెలవలు పెట్టకు. ఎన్నడూ పోట్లాడకు—"

"ఊ!"

"నువ్వు ఏమిటో నీకు ఏమి యిష్టమో, నీగోల యేమిటో- రిపచ్చి చేసినా తెలీనట్టు మెసులు. నీకేం ఫరవాలేదు. నువ్వు తెలివిగలవాడివి!" అన్నాడు మేనమామ.

"అల్లాగే"

"బట్టల్లా వేసుకో"

"ఏం"

"యిల్లాగట్టుకో. అంటూవచ్చి మేనమామే నట్లుకి కట్టిచూపించాడు. సుబ్బారావుకు నవ్వు వచ్చింది. మేనమామంటే యిదే. తల్లి తరువాత తల్లి. యింకోరు ఎవరన్నా అయినే - యిల్లానాట్లనరు, యిల్లా కుర్దూ యేయరు.

"వెళ్లొస్తాను మామయ్యా! అని సుబ్బారావు కదిలాడు.

"పథం"

కుర్రమైనయిస్త్రీకోట్లు తనకు సరిపోయే రెండు తీసుకుని సుబ్బారావు బయిటికొచ్చాడు. వీధిలోబడగానే. "పరాత్పరా! నన్నుకుదురుగల వాణ్ణిగా చెయ్యి. లేదా, పెంధరాశే చంపేశెయ్యి. నన్ను ఆకతాయి అని ఇహనైనా అనిపించకు! అని కళ్లనీళ్లతో పరమేశ్వరుణ్ణి త్రికరణశుద్ధిగా ప్రార్థించాడు. బరువుగా అడుగులేస్తూ-కుదురుగా వుండాలి అనకుంటూ బయలుదేరాడు.

## 2

మన్నాడు చీకటితోనే స్నానంచేసి, దేవుడికి పూచ్చేశాడు. నన్నుబుద్ధిగుండుణ్ణి చెయ్యిరండ్రి కుదురుగలవాడనిపించు తండ్రీ నాసుండె చిట్టెం కట్టిన్నానరే. నేను ఎవర్నీ ఏమీ అనకుండా వుంటేచాలు అని అనకున్నాడు. పెంకాయకొట్టి, హారతికర్పూరం వెలిగించికోటు తొడుక్కున్నాడు. మేనమామ చెప్పినట్లు టంచన్‌గా అయినునిమిషాలు కాదు—పావుగంట ముందే బడికివెళ్లాడు. మొదటిపూట హుషారుగానే గడిచింది. సాయంత్రం యింటికొస్తూంటే - తోటిమాస్టరు ఆంజనేయులు కనిపించాడు. పిచ్చాపాటీలోకి దించాడు. హెడ్‌మాస్టరుగారిని కాస్త పొగిడి, ఆయనలోఉండే ముదనష్టపు గుణాలూ, ఆయనచేసే అంకథందాలప్పనులూ, ఆయనపుంచుకున్న ముండకథా అంతా చెప్పి, వాట్లపై సుబ్బారావు అభిప్రాయం అడిగి, సుబ్బారావు - ఏమిటో లెండి, అన్నాకగానీ వెళ్లలేదు.

వెళ్లాళ్లుగడిచినై. మొదటిసెలజీతం తీసుకున్నాడు. అమ్మయ్య ఒకసెలజీతం తీసుకోటం అంటే - నడుంకాస్త వంగిందన్న మాటే. ఆరుసెల్లు జీతాలు సక్రమంగా పుచ్చుకున్నావో యిహనీవు ప్రమోజకుడివే! అన్నాడు మేనమామ. బతకలేకపోతే బడిపంతులు అంటూరుగానీ, అక్కడా చచ్చినంత ఆర్టువుంది. ఆర్టువుంది అనటంలోనే 'నటన'మాట చెప్పేసినట్లయింది.

పిల్లలు వొకఎత్తూ-టీచర్లు వొకఎత్తూ. ఎలికలు వొకఎత్తూ-పిల్లలు వొకఎత్తూ అన్నట్లు. సుబ్బారావు, తను ఎటుకేసి మొగ్గాలీ అని నెల్లాళ్లు ఆలోచించుకున్నాడు. మనస్సు పిల్లలవైపే మొగ్గుతుంది. నీళ్లల్లోనూ తప్పట్లుకొట్టినట్లే మరి. ఎటూ ఏమీ అంటానికీవీలు లేదు. అయినా పసితనం గనక కుర్రాళ్లనే క్షమించవచ్చు. సుబ్బారావు అంటే క్రమక్రమంగా పిల్లలకు అభిమానం, గౌరవం, చనువూ ఏర్పడ్డై. సుబ్బారావు ముందరే వొకళ్లిద్దరు కుర్రాళ్లు సిగరెట్లుగూడా కాలుస్తారు.

సుబ్బారావు ఎవర్నీ ఏమీ అనలేదు.

"మీరు అల్లా పిల్లలకు చనువివ్వగూడదు" అని హెడ్‌మాస్టరు ఒక హెచ్చరికచేశాడు. సుబ్బారావు పచ్చివిషం మింగినట్లు ఆవిషం మింగి చక్కావచ్చాడు. పరీక్షలు వచ్చినై. సుబ్బారావు — ధారాళంగా మార్కులు వడ్డనచేశాడు. నాతాత మల్లె ఏమన్నా పోయిందా అనుకున్నాడు.

'యిది పద్ధతికాదు, యిల్లా దిద్దరాదు' అని హెడ్‌మాస్టరు సలహా యిచ్చాడు. సుబ్బారావు 'అల్లాగే' అన్నాడుగాని లోపల్లోపల అసహ్యించుకున్నాడు.

పిల్లలు హెడ్‌మాస్టర్ను ఏకటం మొదలుపెట్టారు. సుబ్బారావుమేస్టారుకు హెడ్‌మాస్టరు ఇచ్చినసలహా గోడలకుఉన్న చెవుల్లల్ల బయటపడింది.

ఇది సుబ్బారావే బయటపెట్టాడని హెడ్‌మాస్టరు అనకోటంలో ఆశ్చర్యంలేదు. అనుకున్నాడు. కక్షసాధించబడుతుంది.

సుబ్బారావు రాబోయే మంచి చెడ్డలను ఊహించుకున్నాడు. తాను శతించి నిలబడగలడు. ఏమిటి లాభం? తనతప్ప ఏమీలేదు నిజమే.

ఏమిటి నిజం. పదిమంది అన్నది నిజం ఎవరాపదిమంది? అక్కడ చేరినవాళ్లు. గొంతిక ఉన్నవాళ్లు. ఎవరిమాట చెల్లుతుందో వాళ్లు? ఎవరిమాట చెల్లుతుంది? ఎవరు అనవరానికి తగట్టు నటించగలరో వాళ్లు? ఛీ, నటన, భేష్ నటన. ఈజీవితం నటనకాదా? తన కెందుకు రొష్టు. తను జెన్మంతా ఆకతాయి అనిపించుకోటం, రొష్టు పడటంచేనికి? హెడ్‌మాస్టరుగారి యింటికి వెళ్లి, నెమ్మదిగా ఆయన్ను ముస్తాలో కిదించి తనతప్పు ఏమాత్రం లేదనీ, అపోహపట్టానికిమాత్రం వీలుందనీ చెప్పాడు. హెడ్‌మాస్టరుగారితో ఈ విషయంలో ఆంజనేయులు ఏమిచెప్పిందీ చూచాయగా అందించాడు హెడ్‌మాస్టరుగారు. ఆంజనేయులు తను చేరినరోజున ఏం చెప్పిందీ, తన గుణం చేసుకున్నదీ చెప్పి, తన మంచితనం బుద్ధిచేసే కొన్నట్లు రంగాగూడా చేసి చెప్పాడు. కుర్రాళ్లతో అంత చనువుగా తిరగద్దు, వాళ్లకు కళ్ల బెరుగులో ఉంచాలనీ హెడ్‌మాస్టరు వార్నింగ్ యిచ్చి తన పరిధిదాటుకున్నాడు.

తనకెంత లాభించినా యిరవులమీద చాడీలు చెప్పటం అదే ప్రథమం సుబ్బారావుకు. తను యిరవులు యిల్లా చాడీలు చెప్పినప్పుడు ఎంత చీదరించుకున్నదీ అతనుకు మర్చిపోలేదు. తనమీద తనకు అసహ్యం వేసింది. తన్ను తాను తన్నుకోబుద్ధయింది. ఏది చేయకూడదనుకుంటామో, అదే చేయిస్తుంది ప్రపంచం. అది చేశాకగానీ, దరిద్రాన్నా చూడదు. సుబ్బారావు క్రమక్రమంగా పిల్లలతో కలవడం లేదు. సుబ్బారావునగా ఇప్పుడు పిల్లలు ఎగతాళి పట్టిస్తున్నారు. మార్కులు విడుసనీ, ఫస్టాడనీ, హెడ్‌మాస్టరుగారి దగ్గర గజ్జికుక్క- అనీ అభ్యాచీలు అంటూ సుబ్బారావు వెనిసపడింది. అతను వినీ వినట్లు నటించాడు. ఫిబ్రవరి ఎండలు. సోమరిగా ఉన్నగాలి అప్పుడే చురుగుమంటోంది.

హెడ్‌మాస్టరుగారు అయిందానికీ కానిదానికీ ఛర్రుమంటూవుంటాడు. 'చిత్తం చిత్తం' అని ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికది మట్లాడాకి తప్పుకోవాలి. ఆయన మనస్సులో ఏముందో అదినపెట్టి దానికి అనుగుణం అయ్యేట్టు మట్లాడాలి. యిన్నీ న్యూసెన్సులే. కాని, గత్యంతరం?

మళ్లీ స్కూళ్లు తెరిచారు, సుబ్బారావునే తీసుకుంటారనీ, ఆక్టింగుఖాయం కావచ్చనీ తోటిమాస్టర్లు అంటం మొదలుపెట్టారు. యింకా సుబ్బారావు ఉన్నదశలో ఉన్నవాళ్లు సుబ్బారావును హెడ్‌మాస్టర్‌గారి కుక్క అని చాటుగా అనటం మానలేదు. వొకరిగురించి ఒకరు హెడ్‌మాస్టరుగారి మంచీ తద్వారా కమిటీ మెంబర్ల మంచీ సంపాయించాలని తాపత్రయం పడుతున్నారు. ఎవ్వరికీ ఎవ్వరూ తీసిపోరు. ఎవరికివారే సుమ్మకికాయ లంతేమంచియుత్యాలు. సుబ్బారావూ తాపత్రయంపడుతున్నాడు. ఇన్నేళ్ల నుంచీరాని 'కుదురుగలవాడు' ఓరుదు సుబ్బారావుకు వచ్చేసింది. సుబ్బారావు రాత్రీపగలూ, తన ఉద్యోగం ఖాయం అయితే చాలునని తాపత్రయం పడుతూనే ఉన్నాడు.

ఏం చెప్పినా వినడనీ— అదివరకులేని మొనగాడుగుడూ, గర్వంవచ్చాయనీ, తల్లీ తండ్రీ క్రొత్తక్లేటు పెట్టటం సాగించారు.

బజారు వెళ్లనే వెళ్లడనీ, తాను డబ్బుసంపాయిస్తున్నానన్న గీర్వాణాన, తిరుగరంగా అంటూ తిరుగుతున్నాడనీ యింట్లో రగడ ప్రారంభం అయింది. మళ్లీ యిల్లు అంటే భయం వేసే పరిస్థితులు వస్తున్నట్లున్నై. నిద్రలేవటం అంటే భయం వేస్తోంది. అటు బల్లోకి వెళుదామా, వెలేసినవాణ్ణి చూసినట్లు చూస్తారు. యిటు యింటికొద్దామా అంటే- యిల్లు మళ్లీ రవభూమిగా మారుతోంది. స్నేహితుల్నా, యిన్నాళ్లూ తృణీకరించి తిరిగాడు తాను.

సెలవు లివ్వబోతున్నారు. పరీక్షలవుతూనై. ఏడాదిఫలపాయం చేతికి దక్కబోతుంది. యేడాదినుంచీ తను ఎల్లాఎల్లా మారిందీ అంచనాకట్టి చూసుకుంటున్నాడు సుబ్బారావు. తనలో యింతమార్పు వచ్చింది. తనలో సాబం యేనాడో చచ్చిపోయింది. తను ఎవరుఏమన్నా ఎదురుతిరిగి ఏమీ అనలేడు. సెలవలిచ్చారు. పైసంవత్సరం అతన్ని తప్పకుండా తీసుకుంటారనే నిలుకలేదు. తీసుకుంటే తీసుకోవచ్చు, తీసుకోకపోనూ వచ్చు. ఆంజనేయుల్ని తప్పకుండా తీసుకునే ఏర్పాట్లు జరుగుతూనై. అతను ఎల్లాగైనా హెడ్‌మాస్టరుగారికి అంతరంగికుడు!

బరువుగా యింటికొచ్చాడు. తనా యీదేడాదిమధ్య సుఖపడ్డాడు. తన మనస్సులో మాటా తనలోనే మణిగింది. లేనిపోనిజట్టిలా వచ్చి, పోయినై. ఎప్పుడు ఏనిమిషాన ఏమవుతుందో అనేభీతాహం అస్థిమితంకుదిపోతోంది. కోట్లుయిస్త్రీకి వేసికచ్చాడు, స్నానంచేశాడు. దేవుడిముందర కూర్చున్నాడు, పెంకాయకొట్టాడు, హారతికర్పూరం వెలిగించాడు. యిల్లా బిగ్గరగా అనుకున్నాడు.

పరాత్పరా! 'కుదురు' యిచ్చావు. అదీ చూట్టంబింది. నన్ను నేను చంపుకునీ చూచాను. నన్ను నీవిత్తంవచ్చినట్లు చెయ్యి. మరేంబాధపడను. నన్ను వీలయినేమాత్రం ఆకతాయిచెయ్, కుదురుచేయకుండా చెయ్, మళ్లీ కాస్తయినా మనస్సును సుఖంగస్తుం దేమో!

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T., Madras.

# వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

ఆగస్టు 13 వ తే. మొ॥19 వ తే. వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

**మిథునం** (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు- 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ఉపచయంలో గ్రహబలం మీ ఆలోచనలను కార్యక్రమంలో యుంచి పరిశీలించడానికి అనుకూలిస్తుంది. ఉద్యోగ ప్రయత్నం అనుకూలించే సూచనలున్నవి. ప్రయాణం, నూతనయత్నం 13,16,17ల్లో తప్ప లాభకరం. 17 నుండి ఆర్థికప్రయత్నాలు పట్టుదల చూపడంవల్ల నెరవేరుతవి. 14,15 శుభకార్యం.

**కర్కాటకం** (పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీ ఆర్థికస్థానంలో 17,19, 20 తేదుల్లో గ్రహబలం తీవ్రంగా యుండడంవల్ల కొత్తయత్నాల్లో జాగ్రత్తఅవసరం. నూతనంగా వ్యాపారం, స్పెక్యులేషన్, తలపెట్టడం మంచిదికాదు. చాలా దినాలుగా కాక నిలచిన కార్యక్రమం శ్రద్ధతో ముగించడానికి అవకాశాలు కలుగుతవి. 14,15 యత్నభంగం. 16.17 యత్నసిద్ధి శుభవార్త.

**సింహం** (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో గ్రహస్థితి ఇరువైపులా మార్పులను సూచిస్తుంది. దశాభుక్తికి ఫలం ఏమార్గాన్ని మీరు అనుసరించవలసిందీ చూపవచ్చు. ప్రయాణ పరిష్కారాలు ప్రస్తుతం ఆపండి. లగ్నాధిపతి వ్యయంలో శని అష్టకోణంలో యుండడంవల్ల కొంత మనోజుగుప్పకు కారణాలు ఏర్పడుతవి. ధర్మచింత, దైవభక్తి కలిగుతవి. 13,19 శుభవార్త.

**కన్య** (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో తృతీయాష్టమాధిపతి లగ్నంలో 18 నుంచి సంచారం దిస్తాడు. ఈచారఫలితం ఎక్కువగా మీజన్మకోటిలో కుజస్థితినిబట్టి యుంటుంది. ఉద్యోగవృత్తులు యథాతథంగా యుంటవి. ప్రయాణం, ముఖ్య కార్యక్రమం 14, 18ల మధ్య నిర్విఘ్నంగా సాగుతవి. మిత్రులకై బాధ్యతగల పనులు నెరవేర్పవలసి యుంటుంది. 18 శుభవార్త.

**తుల** (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లాభంలో గ్రహబలం ఉత్తరోత్తరామీ ఆర్థికపరిస్థితుల్లో అభివృద్ధిని సూచిస్తుంది. ప్రయాణం పరిష్కారాలూ, నూతనయత్నం 15 తర్వాత అనుకున్నట్లు నెరవేరవచ్చు. ప్రయాణం క్రమంతో నెరవేరవచ్చు. శుభప్రస్తావనలూ ఉద్యమాలూ, సమాజంలో ఎక్కువకాలం జరుగుతుంది. 18 శుభవార్త.

**వృశ్చికం** (విశాఖ 4 పాదం. అనూరాధ జ్యేష్ఠ)

ఈవారంలో రాజ్యంలో గ్రహబలం ప్రోత్సాహకరం: ఉద్యోగవృత్తుల్లో మీ లక్ష్యం గురితప్పదు. ప్రయాణం నిలుస్తుంది. వారాంతంలో శుభవర్తమానం వస్తుంది. ప్రస్తుతం పరిష్కారాలూ కోర్టువ్యవహారాలూ ఆపండి. లాభంలో 18 కుజచారం ఆర్థిక అభివృద్ధితోప్రదుకుంది. 13, 19 శుభవార్త, తృప్తి.

**ధనస్సు** (మూల. పూర్వాషాఢ ఉత్తర రాషాఢ. 1 పాదం)

ఈవారంలో మీ ఉద్యోగవృత్తుల్లో లక్కువమార్పులు కాన్పించే సూచనలున్నవి; రాజ్యంలో కుజుడు దుష్టబలంతోకూడి యుండడంవల్ల ఆవేశంతో యత్నకార్యాలు జరుపుతారు. కార్యక్రమంలో క్రమ, సమాజంలో అగ్రద్రర్శలిగే సూచనలున్నవి. కోర్టువ్యవహారాలు, వ్రాతలూ 13, 14 లో లాభకరం, శుభవార్త.

**మకరం** (ఉత్తరాషాఢ 2. 3. 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1. 2. పాదాలు)

ఈవారంలో పట్టాప్తకాల్లోనే గ్రహబలం అంతా యుంటుంది. వారాంతంలో ఆరోగ్యభంగంకలిగే సూచనలున్నవి. రాజీలూ, పరిష్కారాలూ, వ్రాతలూ 14, 15 ల్లో లాభకరం. ప్రయాణం, సారస్వతయత్నం 17, 18 ల్లో అనుకూలించవచ్చు, స్పెక్యులేషన్ 19 తప్ప లాభించదు, 16 శుభవార్త.

**కుంభం** (ధనిష్ఠ 3. 4 పాదాలు. శతభిషం పూర్వాభాద్ర 1. 2. 3 పాదాలు)

ఈవారంలో సప్తమంలో గ్రహబలం వ్యాపారపరిస్థితుల్లో కొంత అనుకూలాన్ని సూచిస్తుంది. జాగ్రత్తతో కుటుంబ, కోర్టు, పరిష్కారాలు జరుపవలసి యుంటుంది. భక్తిశ్రద్ధలతో యత్నకార్యక్రమం జరుపకలుగుతారు. 15 వరకు నూతనయత్నం తలపడ్డు. 18 శుభవార్త.

**మీనం** (పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర రేవతి)

ఈవారంలో చతుర్థంనుండి శనివీక్షించడం, అష్టమంలో ఇతర గ్రహబలంమారుతూ వృత్తివ్యాపార పరిష్కారాదుల్లో 'జాగ్రత్త అవసరం' అని సూచిస్తుంది. ప్రయాణం తలపెట్టవద్దు. సమాజంలో ఎక్కువగా అభిప్రాయభేదాలు ఏర్పడవచ్చు. ప్రయాణం ఆగుతుంది. 19 వ్రాతలు లాభకరంగాయుంటవి. శుభవార్త.

**గ్రహస్థితి**

రవి (17 నుండి సింహం), కుజుడు (18 కన్యాప్రవేశం), (కటకం), గురు బుధశుక్రులు (సింహం), శని (మిథునం), చంద్రుడు (వృషభ మిథున కటకసింహాల్లో) 17, 19 సింహంలో పంచగ్రహకూటం.

**ధరలు**

**ప్రత్తి, (జారిల్లా) నూలూ, వస్త్రాలు**

ఈవారంలో ప్రత్తి స్పెక్యులేషన్‌కొంత స్థిమితంగా యుంటుంది. నూలూ, వస్త్రాలు కొంత ధర తగ్గుతవి.

**వెండి - బంగారాలు**

14 తేది రవి శనికి అర్ధకోణస్థితి బంగారు వెండి ధరల్లో మార్పులకు అవకాశం ఇస్తుంది.

**వాటాలు**

స్వల్పవారలతో చలామణి నిలచియుంటుంది.

**ధాన్యములు - ఆహారవస్తువులు**

పొట్టుధాన్యములు 14 నుండి గ్రమేణా తగ్గుతవి. నూనెగింజలూ, (వేరుశనగ మొ) ఇంకా తగ్గేసూచన లున్నవి. మసాలావస్తువులూ ఫలములూ ధరలు నిలచియుంటవి.

**విశేషములు**

17 సింహంలో గ్రహపంచవేధ బొంబాయి కలకత్తాప్రాంతములలో 4 మాసములలో కొంతకాలము కలిగించవచ్చు.

## లగ్నఫలాలు

**మేషం** (అశ్విని, భరణి. కృత్తిక 1 పాదం)

ఈవారంలో తృతీయపంచమాల్లో గ్రహబలం ముఖ్యరంగాలన్నింటిలోకూడా ప్రోత్సాహాన్ని సూచిస్తుంది. 15 వరకు కార్యక్రమం కొంత కనబడడానికి క్రిందిఉద్యోగసౌకర్యాలతో భేదాభిప్రాయాలుకలుగుతుంది. ప్రయాణం 17,18 ల్లో లాభకరం. వ్యాపారం జాగ్రత్తతో జరుపుకోవలసియుంటుంది. 19 పనితొందరవల్ల మనస్సు చికాకుగా యుండవచ్చు. 14 శుభవార్త.

**వృషభం** (కృత్తిక 2,3,4 పాదాలు. రోహిణి. మృగశిర 2 పాదాలు)

ఈవారంలో ముఖ్యగ్రహబలం అంతా కేంద్రంలో యుండడంవల్ల ఎంతో జాగ్రత్తతో వృత్తివ్యాపార ఉద్యమాలు నడుపుకోవడం అవసరం. ఉద్యోగస్థితి ఉత్తమంగా యుంటుంది. అయినవారితో అభిప్రాయభేదాలు కలుగుతవి. ముఖ్యపరిష్కారాలూ, కుటుంబవ్యవహారాలూ ప్రస్తుతం ఆపండి. ప్రయాణం వారాంతంలో క్రమతో జరుగవచ్చు. 17,18 యత్నలాభం.

**మిథునం** (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు- 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ఉపచయంలో గ్రహబలం మీ ఆలోచనలను కార్యక్రమంలో యుంచి పరిశీలించడానికి అనుకూలిస్తుంది. ఉద్యోగప్రయత్నం అనుకూలించే సూచనలున్నవి. ప్రయాణం, నూతనయత్నం 13,16,17ల్లో తప్ప లాభకరం. 17 నుండి ఆర్థికప్రయత్నాలు పట్టుదల చూపడంవల్ల నెరవేరుతవి. 14,15 శుభకార్యం.

**కర్కాటకం** (పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీ ఆర్థికస్థానంలో 17,19, 20 తేదుల్లో గ్రహబలం తీవ్రంగా యుండడంవల్ల కొత్తయత్నాల్లో జాగ్రత్తఅవసరం. నూతనంగా వ్యాపారం, స్పెక్యులేషన్, తలపెట్టడం మంచిదికాదు. చాలా దినాలుగా కాక నిలచిన కార్యక్రమం శ్రద్ధతో ముగించడానికి అవకాశాలు కలుగుతవి. 14,15 యత్నభంగం. 16.17 యత్నసిద్ధి శుభవార్త.

**సింహం** (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో గ్రహస్థితి ఇరువైపులా మార్పులను సూచిస్తుంది. దశాభుక్తికి ఫలం ఏమార్గాన్ని మీరు అనుసరించవలసిందీ చూపవచ్చు. ప్రయాణ పరిష్కారాలు ప్రస్తుతం ఆపండి. లగ్నాధిపతి వ్యయంలో శని అష్టకోణంలో యుండడంవల్ల కొంత మనోజుగుప్పకు కారణాలు ఏర్పడుతవి. ధర్మచింత, దైవభక్తి కలిగుతవి. 13,19 శుభవార్త.

**కన్య** (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో తృతీయాష్టమాధిపతి లగ్నంలో 18 నుంచి సంచారం దిస్తాడు. ఈచారఫలితం ఎక్కువగా మీజన్మకోటిలో కుజస్థితినిబట్టి యుంటుంది. ఉద్యోగవృత్తులు యథాతథంగా యుంటవి. ప్రయాణం, ముఖ్య కార్యక్రమం 14, 18ల మధ్య నిర్విఘ్నంగా సాగుతవి. మిత్రులకై బాధ్యతగల పనులు నెరవేర్పవలసి యుంటుంది. 18 శుభవార్త.

**తుల** (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లాభంలో గ్రహబలం ఉత్తరోత్తరామీ ఆర్థికపరిస్థితుల్లో అభివృద్ధిని సూచిస్తుంది. ప్రయాణం పరిష్కారాలూ,




50 ఏళ్ళపండుగ సభ్యులు

బాటా సంస్థ సంస్థాపకులు - గొప్ప జాతీయవాదుడు అయిన తామస్ బాటా గారి విజయదశమి 12-వ వార్షికమును, బాటా సంస్థకొక్క 50-వ వార్షిక మహోత్సవమును ఒరుపుచున్నాము.

తామస్ బాటా గారికి మరణింపవచ్చును. కాని ఆయన తలపెట్టిన కార్యము, అతను వేసిన పునాదులపై నిలిచి అభివృద్ధి చెందును ప్రపంచము తుదిని అతని వేనకు వేలమంది అనుచరులు, అంతేవారులచే నిర్వహింపబడుచున్నది.

ఇండియాలో 15,000 మంది బాటా ప్రజలమైన మేము, యుద్ధ విజయమునకు మనసార తోడ్పడుచున్నాము. ఆఖరు తుపాకి ప్రేలి, శాంతి నెలకొనిన తరువాత, మీ పౌర ప్రయోజనములకు బాటా నాణ్యత, నైపుణ్యము, తిరిగి మీ సేవలో నిమగ్నమై యుండగలవు.

బాటానగరు Bata బాటాబూటుక